


RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

ప్రచురణ :తెలంగాణ , సంపాదకులు :చెరుకు ఉపేందర్ , బుధవారం - 11 - సెప్టెంబర్ - 2024 ,

సంపుటి 02, సంచిక : 08, పేజీలు -4 వెల రూ.5/-

## మణిపూర్‌లో 5 రోజుల పాటు ఇంటర్నెట్ బంద్

మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగిన నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

ఐదు రోజుల పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది.



మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగిన నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఐదు రోజుల పాటు ఇంటర్నెట్ మిగతా..2లో

## చర్చలకు ఒకే అంటూనే.. మరోవైపు దాడులు

మిడిల్‌ఈస్ట్‌లో యుద్ధ వాతావరణం ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదు.



మిడిల్‌ఈస్ట్‌లో యుద్ధ వాతావరణం ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదు. ఒకవైపు చర్చలకు ఒకే అంటూనే ఇజ్రాయెల్.. హమాస్ అంతమే లక్ష్యంగా ప్రధాన మిగతా..2లో

## హైడ్రోజన్ ఉత్పత్తిలో అగ్రస్థానం!

సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ న్యూఢిల్లీలో 64వ వార్షిక సమావేశాన్ని నిర్వహించింది.



సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ న్యూఢిల్లీలో 64వ వార్షిక సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర రోడ్డు రవాణా & రహదారుల శాఖ

## నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడండి



- ఎవరి అంతు ఎవరు తేలుస్తారో చూద్దాం
- అరికెపూడికి ఆ పదవి ఎలా ఇస్తారన్న ప్రశాంత్ రెడ్డి... మీ మధ్య విభేదాలతో మాకేం సంబంధమన్న శ్రీధర్ బాబు
- పీఏసీ చైర్మన్ పదవి మొదటి నుంచి ప్రతిపక్షానికి ఇవ్వడం ఆనవాయతీ అన్న బీఆర్ఎస్
- పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేకు ఎలా ఇస్తారని ప్రశ్న

2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ శాసనసభ మొత్తం మూడు ఆర్థిక కమిటీలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా ఇటీవలే బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ నియమితులయ్యారు. ఈ క్రమంలోనే ఆయన ఎంపికపై ప్రతిపక్ష బీఆర్ఎస్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేకు పీఏసీ పదవా.. సిగ్గు సిగ్గు అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ఫైర్ అయ్యారు. మరోవైపు ప్రతిపక్ష నేతకు ఇవ్వాల్సిన పదవిని పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేకు ఇవ్వడం ఏంటని గులాబీ లీడర్లు స్పీకర్ పాత్రపై బహిరంగంగా మాట్లాడుతున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం మంత్రి శ్రీధర్‌బాబు సీఎల్పీ కార్యాలయంలో మాట్లాడుతూ.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులకు ఆయన కౌంటర్ ఇచ్చారు. శాసనసభ నియమాల ప్రకారమే పీఏసీ నియామకం జరిగిందని స్పష్టం చేశారు. సభాపతిని అవమానించేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. వ్యక్తులపై భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరూ వ్యవస్థలను గౌరవించాల్సిందేనని అన్నారు. ఓ ప్రక్రియ ప్రకారమే అసెంబ్లీ కమిటీలు ఏర్పాటు చేశామని తెలిపారు. స్పీకర్ నిర్ణయంపై ఎవరూ మాట్లాడడానికి వీలు లేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలు గుడుస్తున్నా.. బీఆర్ఎస్ నేతల తీరు ఏ మాత్రం మారడం లేదని ఫైర్ అయ్యారు. ఇప్పటికైనా ఆ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని శ్రీధర్‌బాబు వార్నింగ్ ఇచ్చారు. పీఏసీ చైర్మన్ పదవి విషయంలో బీఆర్ఎస్ నేతల మాటలు దెయ్యాలు మిగతా..2లో

## మా డిమాండ్ నెరవేర్చితే మోడీ

# లక్ష్య సాధనకు మా సంపూర్ణ సహకారం


మా డిమాండ్ నెరవేర్చితే మోదీ ఎంచుకున్న లక్ష్యానికి సహకరిస్తాం

కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 50 శాతానికి పెంచాలని డిమాండ్

అప్పుడు 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలన్న మోదీ లక్ష్యానికి సహకరిస్తామన్న సీఎం

తెలంగాణకు భారీ రుణభారం సవాల్‌గా మారిందన్న రేవంత్ రెడ్డి

దేశంలోనే తెలంగాణ యంగెస్ట్.. ది ఫ్యూచర్ స్టేట్




బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ భారీ రుణభారం తెలంగాణకు సవాల్‌గా మారిందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు తమకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు. ఇవాళ ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం బృందం సమావేశమైంది. చైర్మన్ అరవింద్ పనగారియా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రానికి రావాల్సిన నిధుల అంశాన్ని కేంద్ర ఆర్థిక సంఘం దృష్టికి తీసుకువెళ్లారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని దీంతో రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

### అలా అయితే మోడీకి సహకరిస్తాం..

గత ఆర్థిక సంవత్సరం చివరినాటికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణ భారం రూ. 6.85 లక్షల కోట్లకు చేరుకుంటే ఇందులో బడ్జెట్ రుణాలతోపాటు మిగతా..2లో

## కేసీఆర్, కేటీఆర్.. సకల జనుల సర్వే రిపోర్టు ఎక్కడ



- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సకల జనుల సర్వే రిపోర్టు ఎక్కడ అని కేసీఆర్, కేటీఆర్‌లను కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంత రావు ప్రశ్నించారు.
- బీసీ కుల గణన తరువాతే స్థానికల ఎన్నికలు జరగాలని అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సకల జనుల సర్వే రిపోర్టు ఎక్కడ అని కేసీఆర్, కేటీఆర్‌లను కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంత రావు ప్రశ్నించారు. ఇవాళ ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. బీసీ కుల గణన తరువాతే స్థానికల ఎన్నికలు జరగాలని అన్నారు. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి కుల గణన బిల్లును కూడా అసెంబ్లీలో ప్రవేశపెట్టారని, కోర్టు కూడా మూడు నెలల లోపు కుల గణన రిపోర్టు ఇవ్వాలని మిగతా..2లో

## సైబర్ నేరాలకు ముకుతాడు.. ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలు

దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీకీలక భూమిక పోషిస్తోందని, సైబర్ క్రైమ్‌ల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు.

సైబర్ నేరాలను నిరోధించేందుకు రాబోయే ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలకు శిక్షణ ద్వారా సిద్ధం చేసేందుకు కేంద్ర ఆలోస్తోందని చెప్పారు.



న్యూఢిల్లీ: దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీకీలక భూమిక పోషిస్తోందని, సైబర్ క్రైమ్‌ల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. సైబర్ నేరాలను

## రైల్వే మంత్రితో... బండి సంజయ్

# అత్యవసర భేటీ!



ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి

జమ్మికుంటలో దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ ఆగేలా చూడాలన్న బండి సంజయ్

ఆయా రైల్వే స్టేషన్‌లలో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలని విజ్ఞప్తి

హైదరాబాద్ లోని ఉప్పల్ రైల్వే స్టేషన్ ను అప్ గ్రేడ్ చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు. ఈ సందర్భంగా ఢిల్లీలో రైల్వే మంత్రి ని స్వయంగా కలిసి, వినతి పత్రం ను అందజేశారు బండి సంజయ్. ఈ భేటీలో.. ఉప్పల్ రైల్వే స్టేషన్ అప్ గ్రేడ్ లో భాగంగా రైల్వే స్టేషన్ భవనం తో పాటు, ప్లాట్ ఫామ్ ను ఆధునీకరించాలని, ప్రయాణీకుల రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలను మెరుగుపర్చాలని కోరారు. అలాగే, స్టేషన్లో సోలార్ ప్యానెల్ లను విస్తరించాలని, పార్కింగ్ సౌకర్యాలను ఎక్స్ ప్యాన్షన్ చేయాలని కోరారు. టికెట్ కౌంటర్, లగేజీ నిర్వహణ వ్యవస్థను కూడా మెరుగుపర్చాలని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేకూర్చే ఉప్పల్ స్టేషన్ ని త్వరగా ఆధునీకరించాలని, దానికి సంబంధించిన నిధులను కూడా విడుదల చేయాలని మిగతా..2లో

## ఇది కేవలం తెలంగాణ

# డిమాండ్ మాత్రమే కాదు

తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వెంటనే సహాయం అందించాలి

సచివాలయం వేదికగా కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్‌తో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం, తుమ్మల, ఉత్తమ్ భేటీ అయ్యారు.

కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.



సచివాలయం వేదికగా కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్‌తో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం, తుమ్మల, ఉత్తమ్ భేటీ అయ్యారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. పన్నుల నుంచి మాకు వచ్చే ఆదాయం వాటాను 41% నుంచి 50% పెంచాలని కోరారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివి.. ప్రజలకు ఆర్థిక భరోసా, అధిక భద్రతను మిగతా..2లో

## సికింద్రాబాద్, చర్లపల్లి వద్ద రోడ్ల విస్తరణకు సహకరించండి



**సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి రైల్వే టర్మినల్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.**

న్యూఢిల్లీ: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి రైల్వే టర్మినల్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎంకు సోమవారం లేఖ రాశారు. తెలంగాణలో మౌలికవసతుల అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి మిగతా..2లో

## ముఖ్యమంత్రికి వీళ్ల వెతలు కనిపించడం లేదా



కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీశ్‌రావు మండిపడ్డారు.

తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి ఆరు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడం అమానుషమని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ మిగతా..2లో

## పెంట్లవెల్లిలో జీరోమాఫీ.. సీఎం బూటకపు మాటలకు ఇదే సజీవ సాక్ష్యం

499మందిలో ఏ ఒక్కరికీ రుణమాఫీ కాలేదు

రుణమాఫీ పూర్తి చేశామని గొప్పలు చెప్పుకున్న ముఖ్యమంత్రి మాటలు బూటకమని చెప్పడానికి సజీవ సాక్ష్యం..



రుణమాఫీ పూర్తి చేశామని గొప్పలు చెప్పుకున్న ముఖ్యమంత్రి మాటలు బూటకమని చెప్పడానికి సజీవ సాక్ష్యం.. నాగర్‌కర్నూల్ జిల్లాలోని పెంట్లవల్లి గ్రామమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామంలోని 499 మంది రైతుల్లో ఒక్కరంటే ఒక్కరికీ రుణమాఫీ కాకపోవడం పచ్చి మోసం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. డిసెంబర్ నుంచి ఆగస్టు 15 దాకా డెడ్‌లైన్లు పెట్టిన సీఎం నేటికీ వీరికి రుణమాఫీ ఎందుకు కాలేదో సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పావు శాతం కూడా మాఫీ చేయకుండా వంద శాతం అయిపోయినట్టు ఫోజులు కొట్టిన ముఖ్యమంత్రికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. ఇకనైనా వెంటనే పెంట్లవెల్లి రైతుల గోడు తీర్చాలని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మిగతా..2లో

RNI: TELTEL12215
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
బుధవారం 11-09-2024

# రైల్వే మంత్రితో... బండి సంజయ్ అత్యవసర భేటీ!

బండి సంజయ్ రైల్వే మంత్రిని కోరారు.దీంతో పాటు.. కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61.8 కిలోమీటర్ల మేర చేపట్టే కొత్త రైల్వే లైన్ కు రూ.1415 కోట్ల వ్యయం అవుతుందని, దీనికొరకు డీపీఆర్ కూడా సిద్ధం అయిందని మంత్రి తెలిపారు.అయితే ఈ అంశం రైల్వే బోర్డులో పెండింగ్ లో ఉందని, తక్షణమే ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలపాలని బండి సంజయ్ రైల్వే మంత్రిని కోరినట్లు తెలుస్తోంది.ఈ రైల్వే లైన్ పూర్తయితే కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. దీంతో పాటు కరీంనగర్ నుంచి వరంగల్ మధ్య వాణిజ్య రవాణాకు సంబంధించి కనెక్టివిటీ పెరిగి ఆర్థికాభివృద్ధికి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. దీంతో పాటు జమ్మికుంట స్టేషన్ వద్ద సౌత్ ఎక్స్ ప్రెస్ రైలు ఆగేలా తక్షణమే రైల్వే అధికారులను ఆదేశించేలా చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రిని కోరారు బండి సంజయ్.రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కేంద్ర సహాయమంత్రి, తెలంగాణ బీజేపీ నేత బండి సంజయ్ లేఖ రాశారు. కరీంనగర్ – హసన్‌పర్తి కొత్త రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేయాలని కోరారు. జమ్మికుంటలో దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ ఆగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.కరీంనగర్ నుంచి హసన్‌పర్తి వరకు 61.8 కిలోమీటర్ల మేర నిర్మించే రైల్వే లైన్‌కు రూ.1,415 కోట్ల వ్యయం అవుతుందని, ఈ మేరకు డీపీఆర్ సిద్ధమైందన్నారు. రైల్వే బోర్డులో ఈ అంశం పెండింగ్‌లో ఉందని, వెంటనే ఆమోదం తెలపాలని కోరారు.ఈ కొత్త రైల్వే నిర్మాణం పూర్తయితే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.

## సికింద్రాబాద్, చర్లపల్లి వద్ద రోడ్ల విస్తరణకు సహకరించండి

సారించి పదేళ్లుగా ఈ దిశగా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో రైల్వే అభివృద్ధి శరవేగంగా సాగుతోందని.. కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్‌తోపాటు లైన్ల విద్యుదీకరణ పనులు, 40కిపైగా స్టేషన్ల అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని లేఖలో కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.ఇందులో భాగంగా సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు పెరుగుతున్న రద్దీ దృష్ట్యా హైదరాబాద్ శివార్లలోని చర్లపల్లిలో రూ. 415 కోట్లతో కొత్త రైల్వే టర్మినల్ నిర్మాణం కూడా వేగంగా పూర్తవుతోందన్నారు. చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రారంభోత్సవానికి ప్రత్యక్షంగా హాజరై ప్రజలకు అంకితం చేసేందుకు ప్రధాని మోదీ అంగీకరించారని కిషన్‌రెడ్డి తెలియజేశారు. 100 అడుగుల దాకా రోడ్లు..: 'చర్లపల్లి రైల్వే టర్మినల్‌కు చేరుకోవడానికి ఎఫ్‌సీఐ గోడౌన్ వైపు నుంచి ప్రయాణికుల రాకపోకల కోసం 100 అడుగుల రోడ్డు నిర్మాణం అవసరముంది. దీనిపై మీరు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయించేలా అధికారులను ఆదేశించాలని కోరుతున్నా'అని సీఎం రేవంత్‌ను కిషన్‌రెడ్డి కోరారు. సికింద్రాబాద్ స్టేషన్ మార్గంలోనూ..: దక్షిణ మధ్య రైల్వే కేంద్ర స్థానమైన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను రూ. 715 కోట్లతో అంతర్జాతీయ విమానాశ్రయం స్థాయిలో తీర్చిదిద్దుతున్నామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఏడాది చివరి నాటికల్లా అత్యాధునిక వసతులతో ప్రజలకు ఈ స్టేషన్‌ను అంకితం చేసేందుకు ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయని వివరించారు.

## కేసీఆర్, కేటీఆర్..సకల జనుల సర్వే రిపోర్టు ఎక్కడ

చెప్పిందని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ కూడా బీసీ కుల గణనకు పూర్తి మద్దతు తెలిపారని అన్నారు.అయితే, గత ప్రభుత్వం ప్రతి గ్రామంలో సకల జనుల సర్వే చేసిందని, కానీ ఇప్పటి వరకు ఆ రిపోర్టును మాత్రం బయట పెట్టలేదని ఆరోపించారు. ఇప్పుడు ఆ రిపోర్టులు ఎక్కడికి పోయాయంటూ ఆయన కేటీఆర్, కేసీఆర్‌లను ప్రశ్నించారు. ఇప్పటికైనా కంప్లీట్ డేటాను సీఎస్‌కు అందజేయాలని, ఆ రిపోర్టు ఇస్తే బీసీ కులగణనకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రూ.150 కోట్లు విడుదల చేస్తే కేవలం రెండు నెలల్లోనే బీసీ కుల గణన రిపోర్టు వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలస్యం చేయకుండా కుల గణన ప్రక్రియను ప్రారంభించాలని అన్నారు. అదేవిధంగా కేసీఆర్, కేటీఆర్‌లకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా సకల జనుల సర్వే రిపోర్టును బయట పెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ కుల గణన పూర్తి అయ్యాక సర్పంచ్ ఎన్నికలు వస్తే బడుగు బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని వీహెచ్ అన్నారు.

## సైబర్ నేరాలకు ముకుతాడు..
## ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలు

నిరోధించేందుకు రాబోయే ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలకు శిక్షణ ద్వారా సిద్ధం చేసేందుకు కేంద్ర ఆలోస్తోందని చెప్పారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తొలి ఆవిర్భావ దినోత్సవంలో అమిత్‌షా మంగళవారంనాడు మాట్లాడుతూ, సైబర్ బేస్డ్ డాటా రిజిస్ట్రీ ఏర్పాటు, సైజర్ క్రైమ్ సమాచారం షేర్ చేసేందుకు ఒక పోర్టల్, అనుమానితులు భవిష్యత్ నేరాలకు పాల్పడకుండా నిరోధించేందుకు నేషనల్ రిజిస్ట్రీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాలకు ఎల్లలు లేవని, సైబర్ సెక్యూరిటీ లేకుండా జాతీయ భద్రత అసాధ్యమని స్పష్టం చేశారు.ప్రధాన బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇంటర్మేడియేటరీస్, పేమెంట్ అగ్రిగేటర్లు, టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు, ఐటీ ఇంటర్మేడియేటరీస్, కేంద్ర, రాష్ట్ర లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల ప్రతినిధులతో సైబర్ ఫ్రాడ్ మిటిగేషన్ సెంటర్ (సీఎఫ్ఎంఎస్)ను ఏర్పాటు చేస్తామని అమిత్‌షా ప్రకటించారు. ఈ ఏజెన్సీలు ఆన్‌లైన్ ఆర్థిక నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కలిసికట్టుగా తక్షణ చర్యలకు దిగుతాయన్నారు. లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో 'సహకార సమాఖ్య'కు ఒక ఉదాహరణగా సీఎఫ్ఎంసీ సేవలందిస్తుందన్నారు.మేవాత్, జామ్‌తాఢా, అహ్మదాబాద్, హైదరాబాద్, ఛండీగఢ్, విశాఖపట్నం, గౌహతిలలో ఏర్పాటు చేసిన ఏడు జాయింట్ సైబర్ కోఆర్డినేషన్ టీమ్‌లు మంచి ఫలితాలను ఇస్తున్నట్టు అమిత్‌షా చెప్పారు. 'సైబర్ కమాండోస్' ప్రోగ్రాం కింద రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, సీబీఐ వంటి సెంట్రల్ పోలీస్ ఆర్గనైజేషన్లకు చెందిన సుశిక్షితులతో ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. సైబర్ సెక్యూరిటీకి ఎదురవుతున్న ముప్పును ఈ టీమ్ సమర్థవంతగా ఎదుర్కొంటుందన్నారు. డిజిటల్ స్పేస్‌ను సురక్షితంగా ఉంచడంలో రాష్ట్రాలు, కేంద్ర సంస్థలకు ట్రైన్డ్ సైబర్ కమాండోలు సహకరిస్తారని చెప్పారు. ప్రపంచంలో జరిగే లావాదేవీల్లో 46 శాతం ఇండియాలోనే జరుగుతున్నందున సైబర్ ప్రపంచాన్ని సురక్షితంగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రికి వీళ్ల వెతలు కనిపించడం లేదా

వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి ఆరు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడం అమానుషమని అన్నారు.ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు చెప్పుకునే ముఖ్యమంత్రికి వీరి వెతలు కనిపించకపోవడం శోచనీయమని విమర్శించారు. జీతాలు చెల్లించాలని కోరుతూ సిబ్బంది ఎన్నిసార్లు నిరసనలు తెలియజేసినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా ఉండటం లేదని అన్నారు. వారి గోడును పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. విషజ్వరాలు విజృంభించి రోగులతో ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్న సమయంలో, ఆసుపత్రుల నిర్వహణను ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు విడుదల చేయకుండా చోద్యం చూస్తున్నదని అన్నారు..ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం ఆసుపత్రి సిబ్బందికి శాపంగా మారిందని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, టీవీవీపీ ఆసుపత్రుల్లో పని చేస్తున్న సిబ్బందికి వెంటనే జీతాలు చెల్లించాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

## పెంట్లవెల్లిలో జీరోమాఫీ..
## సీఎం బూటకపు మాటలకు ఇదే సజీవ సాక్ష్యం

సింగిల్ విండోలో 499 మంది రైతులు రుణాలు తీసుకుంటే ఏ ఒక్కరికీ రుణమాఫీ కాలేదు. మూడు విడతల్లో ఒక్క రైతుకు కూడా మాఫీ కాకపోవడంతో వారు ఆవేదన చెందారు. వినతులిచ్చినా, కార్యాలయం చుట్టూ తిరిగినా నెల రోజులుగా అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో పీఏసీఎస్ ముందు సోమవారం రైతులు ధర్నాకు దిగారు.స్వాతంత్ర్య భారతదేశంలోనే రైతు రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ అతి పెద్ద మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి రైతులను నిండా ముంచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇందుకు ఉదాహరణే నాగర్ కర్నూల్ జిల్లా పెంటవెల్లి గ్రామమని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.పెంటవెల్లిలో 499మంది రైతులు ఉండగా.. ఏ ఒక్కరికీ రుణమాఫీ కాకపోవటం దారుణమంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే కేటీఆర్ ట్విటర్‌లో నిప్పులు చెరిగారు. రుణమాఫీ పూర్తిచేశామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రివి బూటకపు మాటలని చెప్పడానికి ఈ గ్రామమే సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. అంత మంది రైతులు ఉన్న పెంటవెల్లిలో ఒక్కరంటే ఒక్కరికీ మాఫీ కాకపోవడం పచ్చి మోసం కాక మరేమిటంటూ ప్రశ్నలు సంధించారు. గత డిసెంబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 దాకా డెడ్ లైన్లు పెట్టుకుంటూ వచ్చిన సీఎం ఈ గ్రామ రైతులకు ఎందుకు మాఫీ కాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## మణిపూర్‌లో 5 రోజుల పాటు ఇంటర్నెట్ బంద్

సేవలను నిలిపివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది.తాజా అల్లర్లను దృష్టిలో ఉంచుకుని కొంతమంది సామాజిక మాధ్యమాల ద్వారా ద్వేషపూరిత ప్రసంగాలు, ఫొటోలు, తప్పుడు సమాచారాన్ని షేర్ చేసి హింసను తిరిగి రెచ్చగొట్టచ్చనే కారణంతో ముందు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయానికి వచ్చింది. రాష్ట్రంలో సెప్టెంబర్ 10 మధ్యాహ్నం 3 గంటల నుండి సెప్టెంబర్ 15 మధ్యాహ్నం 3 గంటల వరకు మొత్తంగా ఐదు రోజుల పాటు ఇంటర్నెట్ సేవలను నిషేధించారు. లీజు లైన్లు, %యూ%లు, బ్రాడ్‌బ్యాండ్‌లు, వూచీ సేవలతో సహా ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలపై తాత్కాలిక సస్పెన్షన్ విధించినట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపిందికుకీ-మైతేయి వర్గాల మధ్య ఘర్షణలతో గతేడాది అట్టుడికిన మణిపూర్‌లో రెండు రోజుల క్రితం అల్లర్లు చెలరేగాయి. సోమవారం రాష్ట్ర రాజధాని ఇంఫాల్, పరిసర లోయలో విద్యార్థుల నేతృత్వంలో నిరసనలు జరగడంతో పోలీసులు మంగళవారం కర్ఫ్యూ విధించారు. ప్రభుత్వ/ప్రైవేట్ ఆస్తులకు ఎటువంటి ప్రాణ నష్టం లేదా ప్రమాదం జరగకుండా నిరోధించడానికి, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విటర్ వంటి వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా తప్పుడు సమాచారం, తప్పుడు పుకార్ల వ్యాప్తిని ఆపడం కోసం ప్రజా ప్రయోజనాల కింద ఈ కొత్త ఆదేశాలను జారీ చేసినట్లు ప్రభుత్వం తెలిపింది.

# మా డిమాండ్ నెరవేర్చితే మోడీ లక్ష్య సాధనకు మా సంపూర్ణ సహకారం

ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని, లేదా అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు తగినంత సహాయం అందిస్తే దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో తమ వంతు బాధ్యతను నేరవేరుస్తామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41% నుంచి 50%కి పెంచాలని కోరారు. ఈ డిమాండ్‌ను నెరవేర్చితే దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోడీ ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామని, తెలంగాణను ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

### సెంట్రల్ స్కీమ్స్ కఠిన నిబంధనతో ఇబ్బందులు

సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కేంద్ర పథకాల కఠిన నిబంధనల కారణంగా వాటి ప్రయోజనాలు పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్‌లను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని కల్పించాలన్నారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని కోరారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదన్నారు. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయం మధ్య పెద్ద అంతరం ఉందన్నారు. ఈ క్రమంలో మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని భట్టి అభిప్రాయం వ్యక్తం చేశారు.కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 నుంచి 50 శాతానికి పెంచాలని, ఈ డిమాండ్‌ను నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలన్న ప్రధాని నరేంద్రమోదీ ఎంచుకున్న లక్ష్యానికి పూర్తిగా సహకరిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బలమైన పునాదులు ఉన్నప్పటికీ ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. భారీ రుణ భారం రాష్ట్రానికి సవాల్‌గా మారిందని వెల్లడించారు.గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణభారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకున్నట్లు తెలిపారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్ బడ్జెట్ రుణాలు కూడా ఉన్నాయన్నారు. గత పదేళ్లలో మౌలికవసతుల కోసం ప్రభుత్వం పెద్ద మొత్తంలో అప్పులు చేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని, వడ్డీని చెల్లించడానికి వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపుతుందని వాపోయారు. అందుకే రుణాల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర సహకారం అవసరమన్నారు.రుణాన్ని రీస్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని లేదా అదనపు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్ అని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని తెలిపారు. దేశంలోనే వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 50 శాతానికి పెంచాలని అన్ని రాష్ట్రాల తరఫున డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో తెలంగాణ వంతు బాధ్యతను నెరవేరుస్తామన్నారు.దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్‌అని.. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్‌గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని రేవంత్ పేర్కొన్నారు.కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41% నుంచి 50%కి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామన్నారు. ఈ డిమాండ్ ను మీరు నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. తెలంగాణను తాము ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని రేవంత్ అన్నారు. తెలంగాణకు తగినంత సహాయం అందించాలని.. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నేరవేరుస్తామన్నారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మీ సిఫారసులు ఉపయోగపడతాయని మేం నమ్ముతున్నామని రేవంత్ పేర్కొన్నారు.

# నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడండి

వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు సెటైర్ వేశారు.ప్రభుత్వాన్ని నడపాలని ప్రజలు మాకు తీర్పు ఇస్తే ఫలితాల తర్వాత కూడా ఏదో జరుగుతుందని బీఆర్ఎస్ నేతల మాట్లాడారని దాంతో లోక్ సభ ఎన్నికల్లో వారిని ప్రజలు జీరో సీట్లకు పరిమితం చేసినా అధికారం కోల్పోయామన్న బాధతో బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మంగళవారం సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన శ్రీధర్ బాబు పదేళ్ళ? రాష్ట్రంలో పదేళ్లుగా ప్రజాస్వామ్య వ్యవస్థలను ఖూనీ చేసిందెవరని ప్రశ్నించారు. గతంలో వ్యవస్థలన్నింటినీ కాలరాస్తూ మా పార్టీ ఎమ్మెల్యేలను రహస్యంగా బీఆర్ఎస్ లో చేర్చుకుని భట్టి విక్రమార్కకు దక్కాల్సిన ఎల్పీ పదవిని దక్కకుండా బీఆర్ఎస్ ఏ విధంగా వ్యవహరించిందో యావత్ తెలంగాణ సమాజం చూసిందన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన వాళ్లే ఇప్పుడు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. స్పీకర్ రాజ్యాంగ స్ఫూర్తితో పీఏసీ చైర్మన్ పదవిని శాసనసభ రూల్స్ ప్రకారమే ఓ ప్రతిపక్షానికి చెందిన శాసనసభ్యుడిని నియమించారని నమ్ముతున్నామన్నారు. స్పీకర్ ను అప్రతిష్టపాలు చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. స్పీకర్ చట్టప్రకారమే ముందుకు వెళ్తున్నారని చెప్పారు. రాజ్యాంగ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వ పని చేస్తోందన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు.

### ఎవరి అంతు ఎవరు తేలుస్తారో చూద్దాం..?

పీఏసీ చైర్మన్ విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను తాను ఖండిస్తున్నానన్నారు. బీఆర్ఎస్ లో వాళ్లకు వాళ్లకు కొట్లాటలు ఉంటే మాకు సంబంధం లేదన్నారు. పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేను అని స్వయంగా చెప్పారని, పీఏసీ చైర్మన్ అయిన వారికి, కేసీఆర్ కు పడకపోతే మాకేం సంబంధం అన్నారు. మీ పార్టీ వ్యవహారాల్లో మీరే సక్రమంగా లేకుండా మాపై విమర్శలు చేస్తే ఎలా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ విషయంలో రాహుల్ గాంధీని ప్రశ్నించే నైతిక హక్కు బీఆర్ఎస్ నేతలకు ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రభుత్వంపై రాజకీయంగా విమర్శలు చేయాలనే ఉద్దేశంతో పొద్దస్తమానం ఓ వైపు కేటీఆర్, మరో వైపు హరీశ్ రావు ట్వీట్లు చేస్తున్నారని విమర్శించారు. గడిచిన ఎనిమిదేళ్ళుగా బీఆర్ఎస్ లో కేవలం కేటీఆర్, హరీశ్ రావు మాత్రమే మాట్లాడుతున్నారని పార్టీలో ఈ ఇద్దరు, ముగ్గురు మాట్లాడితే ప్రజాస్వామ్యమా అని నిలదీశారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు తమ వైఖరిని మార్చుకోవాలని వ్యవస్థలను గౌరవించే విధంగా భగవంతుడు వారికి ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకుంటున్నానన్నారు. ఎవరి అంతు ఎవరు చూడాలో ప్రజలే నిర్ణయిస్తారని ఇప్పటికే రెండు సార్లు వారి అంతు ప్రజలు చూశారని మూడోసారి కూడా ప్రజలే తీర్పు ఇస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజా బలం ఉందని స్పష్టం చేశారు. దానం నాగేందర్ వ్యవహారం కోర్టులో ఉందని కోర్టులో ఉన్న అంశంపై తాను స్పందించనన్నారు. మా పరిపాలన చూసి ఎవరైనా మా పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామన్నారు.పీఏసీ చైర్మన్‌గా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని నియమించడంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఈ పదవిని ప్రతిపక్షానికి ఇచ్చే సంప్రదాయం మొదటి నుంచి వస్తోందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కానీ, అధికార పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేకు ఈ పదవిని ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ లోపాలను ప్రతిపక్షాలు ఎత్తిచూపకుండా ఉండేందుకే అరికెపూడికి ఈ పదవిని కట్టబెట్టారని ఆరోపించారు.తమ పార్టీ నేత హరీశ్ రావు ఈ పదవి కోసం నామినేషన్ వేస్తే తిరస్కరించారని మండిపడ్డారు. పీఏసీ చైర్మన్ పదవి కోసం నాలుగు నామినేషన్లు వచ్చినప్పటికీ ఎన్నికలు ఎందుకు జరపలేదో చెప్పాలని నిలదీశారు. అరికెపూడి గాంధీ కాంగ్రెస్ కండువా కప్పుకున్న విషయం ప్రపంచానికి తెలుసని అన్నారు. మరలాంటప్పుడు... విపక్ష ఎమ్మెల్యేకు ఇవ్వాల్సిన పదవిని ఆయనకు ఎలా ఇస్తారని మండిపడ్డారు. లోక్ సభలో విపక్ష కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్‌ను పీఏసీ చైర్మన్‌గా నియమించారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీలో ఒక రాజ్యాంగం... తెలంగాణలో మరో రాజ్యాంగం ఉందా? అని ప్రశ్నించారు. రాజ్యాంగ రక్షణ అని పదేపదే పలుకుతున్న రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని నిలదీశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని తాము ఇచ్చిన పిటిషన్ సభాపతి వద్ద ఉందని, పెండింగ్‌లో ఉన్నప్పుడు పదవి ఇవ్వడమేమిటన్నారు. పీఏసీలో హరీశ్ రావు ఉండాలనుకుంటే అధికార పార్టీ ఎందుకు భయపడుతుందో చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డివి శిఖండి రాజకీయాలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### మీ మధ్య అభిప్రాయభేదాలు ఉంటే మాకేం సంబంధం?

పీఏసీ చైర్మన్ పదవిపై ప్రతిపక్షాల విమర్శలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. శాసనసభ నియమాల ప్రకారమే నియామకం జరిగిందని స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేను అని గాంధీ చెప్పారన్నారు. బీఆర్ఎస్ నేతలతో పీఏసీ చైర్మన్‌కు అభిప్రాయభేదాలు ఉంటే తమకు సంబంధం లేదన్నారు. ప్రభుత్వాన్ని నడపడమే తమ బాధ్యత అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో... ఆ తర్వాత లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదన్నారు.

# ఇది కేవలం తెలంగాణ డిమాండ్ మాత్రమే కాదు

కల్పిస్తాయని తెలిపారు.కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారు. ఫలితంగా కేంద్ర పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. రాష్ట్రాలు తమ అవసరాలు అనుగుణంగా కేంద్ర పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని అందించాలనికోరారు. సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉంది. ఇది తెలంగాణ డిమాండ్ కాదు అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని తెలిపారు. ఆర్థిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వెంటనే సహాయం అందజేయాలని ఆర్థిక మంత్రి, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. పన్నుల నుంచి రాష్ట్రానికి వచ్చే ఆదాయం వాటాను 41 శాతానికి నుంచి 50 శాతానికి కేంద్రం పెంచాలని అడిగారు. ప్రజా భవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశం ఈరోజు(మంగళవారం) జరిగింది. చైర్మన్, సభ్యులతో కూడిన ఈ సమావేశం కాసేపటి క్రితమే ప్రారంభమైంది. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయని వివరించారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ రాష్ట్రాలకు కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని అన్నారు. ఫలితంగా కేంద్ర ప్రయోజిత



పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, షబ్బీర్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం అందించాలని మంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. తెలంగాణ కీలక దశలో ఉందని.. ఆర్థికంగా, వేగంగా అడుగులు వేస్తోందని అన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ. 6.85 లక్షల కోట్లకు పైగా రుణభారంతో రాష్ట్రం సతమతం అవుతోందని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉందని చెప్పారు. సంక్షేమ పథకాలను బలోపేతం చేయడం కోసం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందని చెప్పారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వివరించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. చారిత్రక కారణాలవల్ల అసమాన అభివృద్ధి ఇ క్కడ ఉందని చెప్పారు రాష్ట్రానికి. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయంలో భారీ తేడా ఉందని అన్నారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందని చెప్పారు. సమాన తలసరి ఆదాయం పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు .

## చర్చలకు ఒకే అంటూనే.. మరోవైపు దాడులు



నగరమైన గాజాపై దాడులు చేస్తూనే ఉంది.తాజాగా పాలస్తీనా భూభాగానికి దక్షిణాన ప్రజలు ఆశ్రయం పొందుతున్న ప్రాంతంపై ఇజ్రాయెల్ దళాలు దాడులు చేయడంతో దాదాపు 40 మంది మరణించారు, అలాగే మరో 60 మంది గాయపడ్డారని గాజా పౌర రక్షణ ఏజెన్సీ మంగళవారం తెలిపింది.యుద్ధం ప్రారంభంలో ఖాన్ యునిస్‌లోని అల్-మవాసీని సురక్షితమైన ప్రాంతంగా గుర్తించగా, యుద్ధంలో నష్టపోయిన అనేక మంది నిరాశ్రయులు అక్కడ ఆశ్రయం పొందుతున్నారు. అక్కడ దాడులు చేయమని ప్రకటించినప్పటికీ కూడా ఇజ్రాయెల్ బాంబు దాడులు చేసిందని స్థానిక అధికారులు తెలిపారు. అయితే ఈ దాడులపై స్పందించిన ఇజ్రాయెల్ ఆ ప్రాంతంలోని హమాస్ కమాండ్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసినట్లు పేర్కొంది.దాదాపు పదివేల మంది పాలస్తీనియన్లు అక్కడ ఆశ్రయం పొందుతున్నారు. ఇజ్రాయెల్ సైన్యం అప్పుడప్పుడు ఆ ప్రాంతంలో, చుట్టుపక్కల దాడులను నిర్వహిస్తుందని గాజా సివిల్ డిఫెన్స్ అధికారి మహ్మద్ అల్-ముఘైర్ మంగళవారం తెలిపారు. తాజా దాడుల్లో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించాం, అయితే వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని ఆయన చెప్పారు. ఎలాంటి హెచ్చరికలు లేకుండానే శిబిరాలపై దాడులు చేశారు. 20 నుండి 40 కంటే ఎక్కువ టెంట్లు పూర్తిగా దెబ్బతిన్నాయని అధికారి తెలిపారు. దాడులు జరిగిన ప్రాంతంలో మిలిటెంట్లు ఉన్నారన్న ఇజ్రాయెల్ వాదనలను "పచ్చి అబద్ధం" అని హమాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది.

## హైడ్రోజన్ ఉత్పత్తిలో అగ్రస్థానం!

మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. హైడ్రోజన్ ఉత్పత్తి గురించి ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా హైడ్రోజన్ ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉండగల దేశాల జాబితాలో భారత్ ముందు వరుసలో ఉండాలని గడ్కరీ పేర్కొన్నారు. ఆటోమోటివ్ పరిశ్రమ దేశం మొత్తం జీడీపీకి 6.8 శాతం అని వెల్లడిస్తూ.. తయారీ రంగం దేశాభివృద్ధికి కీలకమని



అన్నారు. 2030 నాటికి కార్బన్ ఉద్గారాలను తగ్గించాలని చెప్పారు.దేశంలో హైడ్రోజన్ ఉత్పత్తిని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని.. ఎలక్ట్రోలైజర్ల ఉత్పత్తిలో భారతదేశాన్ని అగ్రస్థానానికి తీసుకురావడానికి హైడ్రోజన్ ఉత్పత్తిని స్థానికీకరించే సాంకేతికత అవసరమని ఆయన అన్నారు. బయోహైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడానికి వ్యర్థాలను ఉపయోగించాలనే ప్రతిపాదన గురించి ఆయన మాట్లాడారు.భారతదేశం ప్రస్తుతం ఆటోమొబైల్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా మూడవ అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. రాబోయే రోజుల్లో ఇది మరింత వృద్ధి చెందుతుంది. కాబట్టి ఫ్యూయెల్ వాహనాలను వీలైనంత వరకు తగ్గించాలని గడ్కరీ సూచించారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ఉపయోగపడుతుందని అన్నారు. పెట్రోల్ దిగుమతులను తగ్గించుకోవాలని.. దీనికి ప్రత్యామ్నాయ ఇంధనాలను ఉపయోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## మున్నేరు వరద బాధితులకు వంట సామాగ్రి అందించిన కీసర రవీందర్ రెడ్డి రజిని



**కల్లూరు - ప్రభాత సూర్యుడు:** మండల పరిధిలోని పేరువంచ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీసర రవీందర్ రెడ్డి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన ఖమ్మం మున్నేరు వరద బాధితులకు తన వంతు సహాయంగా బట్టలు మరియు వంట పాత్రలు గ్లాసులు ప్లేట్లు సుమారు గా 13000 రూపాయల విలువచేసే వంటసామాగ్రిని గ్రామపంచాయతీ కార్యదర్శి రాజుకు అందించిన కీసర రవీందర్ రెడ్డి, రజిని దంపతులు.

## ఇక నుండి ఆ నాలుగు గ్రామాలు మున్సిపాలిటీలోనే

- మున్సిపాలిటీలో గ్రామాల విలీన ప్రక్రియ పూర్తి

- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్, పర్యవేక్షణ అధికారి శ్రీపాద రామేశ్వర రావు వెల్లడి



**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు:** ఔటర్ రింగ్ రోడ్ చేరువలోని 51 గ్రామాలు సమీప మున్సిపాలిటీల్లో విలీనానికి ప్రభుత్వం గతంలోనే ఆదేశాలు జారీ చేసిన విషయం విధితమే. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని తారామతి పేట, బాచారం, గౌరెల్లి, కుత్బుల్లాపూర్ గ్రామాలు పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో విలీనం కానున్నాయి. దీనికి సంబంధించి విలీన ప్రక్రియ ఏర్పాట్లు దాదాపుగా పూర్తయ్యాయి. ఈ నెల 10వ తేది (మంగళవారం) నుండి ఆ నాలుగు గ్రామాలు గ్రామపంచాయతీ నుండి పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో విలీనమైనట్లు పర్యవేక్షణ అధికారి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ శ్రీపాద రామేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. విలీన ప్రక్రియకు సంబంధించిన వ్యవహారాలు దాదాపుగా పూర్తయ్యాయని, గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డులు, పంచాయతీ కార్యదర్శులు మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకున్నారని, పంచాయతీ సిబ్బంది, కార్మికులు యధావిధిగా ఆయా గ్రామాల్లోని కొనసాగునున్నారని తెలిపారు. గతంలో మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి నాలుగు గ్రామాలతో పాటు మున్సిపాలిటీలో నూతనంగా విలీనమైన బాచారం, తారమతి పేట, గౌరెల్లి, కుత్బుల్లాపూర్ గ్రామాలకు కూడా కమిషనర్ గా ప్రస్తుత కమిషనర్ రవీందర్ రెడ్డినే వ్యవహరిస్తారని తెలిపారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి నాలుగు గ్రామాలతో పాటు నూతనంగా విలీనమైన నాలుగు గ్రామాలను కలుపుకొని మొత్తం ఎనిమిది గ్రామాలుగా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ రూపాంతరం చెందిందని పేర్కొన్నారు.

## సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు



**సిద్దిపేట అర్బన్ - ప్రభాత సూర్యుడు:** సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో షీ టీమ్ కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థినిలకు ఎవరైనా అవహేళన చేసిన ఇబ్బందులకు గురిచేసిన ఒక చిట్టి రాసి అందులో వేయాలని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ సూచించారు. చిట్టి రాసిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. బాక్స్ కు సంబంధించిన లాక్ అండ్ కి షీటీమ్ బృందం వద్ద ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ఇబ్బందులకు గురి అయ్యే మహిళలు విద్యార్థినిలు బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సునీత మరియు అధ్యాపకులు కృష్ణయ్య, రజని, హరిబాబు, సిద్దిపేట షీటీమ్ బృందం తదితరులు పాల్గొన్నారు

## విధులు నిర్వహిస్తున్న మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి

**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు:** హెచ్ఎండిఏ విభాగంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఔటర్ రింగ్ రోడ్డులో విధులు నిర్వహిస్తున్న మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అబ్దుల్లాపూర్ మెట్ ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం మండల పరిధిలోని తారామతి పేట గ్రామానికి సమీపంగా ఔటర్ రింగ్ రోడ్డులో బసవపురం లలిత (45) విధులు నిర్వహిస్తుండగా, మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయంలో అతివేగంగా ఘట్కేసర్ వైపు ప్రయాణిస్తున్న కారు (టీఎస్ 07 ఈడబ్ల్యూ 5006) డ్రైవర్ నిర్లక్ష్యంతో లలితను బలంగా ఢీకొట్టింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన లలితను పీర్జాదిగూడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ లలిత మృతి చెందిందని, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీర మహిళ చాకలి ఐలమ్మ



**రంగారెడ్డి - ప్రభాత సూర్యుడు:** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ అని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక కొనియాడారు. మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్థంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్థంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ పోరాటంలో వీర వనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి 2022 సెప్టెంబరు 22న ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో జన్మించిన చాకలి ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ భూమినాది, పండించిన పంటనాది, తీసుకెళ్లడానికి దొరెవ్వడు, నా ప్రాణం పోయిన ఈ భూమి, పంట దక్కనివ్వనంటూ తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టిందని తెలిపారు. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985న అనారోగ్యంతో మరణించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ పోరాట వాటి మనం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి కేశవ్ రామ్, రజక సంఘం ప్రెసిడెంట్ ఎ. ఆంజనేయులు, జిల్లా రజక సంఘం ప్రెసిడెంట్ ఎమ్. అజయ్, బి. సి. ఫ్రంట్ ఛైర్మన్ మల్లేష్ యాదవ్, ఆదిభట్ల మున్సిపల్ ఛైర్మన్ నిరంజన్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజి కాలువలు తీయించండి మహాప్రభో

### సీసీ రోడ్ల పైన వర్షపు నీరు ప్రవాహం.
### ఇలాగైతే వ్యాధులు ప్రబలవా.!
### ఖాళీ స్థలాలలో అడవిలా పెరిగిన పిచ్చి చెట్లు.

**కల్లూరు - ప్రభాత సూర్యుడు:** మండల పరిధిలోని పేరువంచ గ్రామ పంచాయతీ లో అన్ని వార్డుల్లో సీసీ రోడ్ల కీ ఇరువైపులా డ్రైనేజ్ లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీలో డ్రైనేజీ కాలువలు తీయాలని గ్రామ ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.అధికారులు వాటిపై దృష్టి పెట్టకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తున్న పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో







పలు ప్రదేశాలలో ఎన్నో ఏళ్లుగా ఖాళీ స్థలాలు ఉండి అట్టి స్థలాల లో ఆ యాజమాన్యం ఎటువంటి శుభ్రం చేయకపోవడం తో ఆ స్థలంలో విషపురుగులు నివాసం ఉంటున్నాయి.ఆ విషపురుగు లు పక్క ఇళ్లలోకి ప్రవేశించడం అదృష్టవశాత్తు వాటిని గుర్తించి చంపడంతో ప్రాణం హాని తప్పిన సందర్భాలు కోకోల్లలుగా ఉన్నాయి. ఏ సమయంలో ఏం జరుగుతుందో అనే భయాందోళనలో బిక్కు బిక్కుమంటున్నారు గ్రామ ప్రజలు. వర్ష బావ పరిస్థితుల వలన వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ఖాళీ స్థలాలలో దోమలకు నివాసాలుగా మారిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఖాళీ స్థలం యజమానులు కూడా స్థలాలపై దృష్టి సారించకపోవడం వల్ల పిచ్చి మొక్కలు అడువులను తలపిస్తున్నాయి. ఆర్ అండ్ బి రోడ్డు నుండి పంచాయితీ కార్యాలయం వరకు సీసీ రోడ్ల పైన వర్షపు నీరు, ఇళ్ల లో వాడిన మురికి నీరు పంట కాలువ లా సీసీ రోడ్ల పైన ప్రవహించడం జరుగుతుంది. గ్రామం పంచాయితీ లో సరైన డ్రైనేజీలు కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

గ్రామములో తేలిక పాటి వర్షాలు పడితే చాలు సీసీ రోడ్ల పైన వర్షపు నీరు పంట కాలువలు తలిపిస్తున్న వైనం అలాగే వర్షాలు లేని సమయం లో కూడా ఇళ్ల లో వాడిన మురికి డ్రైనేజ్ లు లేక సీసీ రోడ్ల పైనే ప్రవహించడం జరుగుతుంది. గ్రామపంచాయితీ కార్యలయం, స్కూల్ ,దేవాలయం వెళ్ళతానికి ఇది ప్రధాన రహదారి కావడంతో పిల్లలు, పెద్దలు నీళ్ళ లోనే నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి దాపురించిందని తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నట్లు గ్రామ ప్రజలు తెలియజేశారు. ప్రజలు రోగాల బారిన పడకముందే అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మహిళలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాల అరికట్టాలి

### మహిళా చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి



**భద్రాచలం - ప్రభాత సూర్యుడు:** రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టి, మహిళలకు ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేయాలని పిఒడబ్ల్యు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కచ్చల కల్పన డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలో భద్రాచలం పి ఓ డబ్ల్యు ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ జనరల్ బాడీ సమావేశంలో పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కెచ్చేల కల్పన పాల్గొని మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు పాల్పడుతున్న వారిలో నూటికి 99 శాతం మంది మద్యం గంజాయి డ్రగ్స్ మత్తులోనే చేస్తున్నారనేది నేర పరిశోధక శాఖ చెబుతుంది అయినా పాలకులు, మద్యాన్ని ఒక ఆదాయ వనరు గాని చూస్తున్నారు దీనితో వంటల మహిళల శాతం పెరుగుతున్నది. అంటే చనిపోవడం విడిపోవడం కుటుంబ కలహాలు ఇలాగ అనేకంగా జరుగుతున్నాయి. కొద్ది సంవత్సరాల్లోనే విచ్చినమవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అశాంతితో నిత్యం ఘర్షణలతో ప్రేమ రహితంతో సంసారాలు పాడైపోతున్నవి. 1860 నుండి ఇప్పటివరకు ఎన్ని చట్టాలు చేసినా కాగితాలకే పరిమితం అయిపోతున్నాయి అని ఆమె అన్నారు. అదే విధంగా గృహింస 498 చట్టం కూడా అమలు చేయడంలో వెనకబడి ఉందని



ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షురాలు వై సావిత్రి మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సులు ఫ్రీ బస్సుల పేరుతో పాడైపోయిన బస్సులను నడుపుతున్నారని బస్సులు తగ్గించి డీలక్సు సూపర్ లగ్జరీలు పెంచారని కొత్త బస్సులు కొనుగోలు చేయాలని. మారుమూల ప్రాంతాలకు కూడా బస్ సౌకర్యం కల్పించాలని అన్నారు. వైద్య సౌకర్యాల కల్పించాలని డెంగ్యూ చికెన్ గునియా తదితర వ్యాధుల్ని అరికట్టడానికి గ్రామీణ ప్రాంతాల్లో విద్య పాదపాదికన వైద్య బృందాలు పర్యటించాలని ఏరియా ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జనరల్ బాడీ సమావేశంలో పివోడబ్ల్యూ ప్రగతిశీల మహిళా సంఘం నూతన డివిజన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. భద్రాచలం డివిజన్ కార్యదర్శిగా కొండ భవాని, డివిజన్ అధ్యక్షురాలుగా మునిగేలా మహేశ్వరి, ఉపాధ్యక్షులు. వెంకట నర్సమ్మ. సహాయ కార్యదర్శి. సిమిడి సుజాత . కోశాధికారి ఆర్ శారద. కమిటీ సభ్యులు. ఎస్.కె మైమదా పూజారి సామ్రాజ్యం కల్లూరి చంద్రమ్మ మరో ముగ్గురితో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి సాయి. మునిగేల శివ ప్రశాంత్ కొండ కౌశిక్. కుమారి, కోటేశ్వరమ్మ. చిన్న తల్లి. రేవతి. శాంతక్క. తదితరులు పాల్గొన్నారు.

### మహిళా సాధికారతకు మహిళలే కృషి చేయాలి

# పలువురు వక్తల పిలుపు






**ఉమ్మడి కమ్మం జిల్లా ప్రతినిధి ప్రభాత సూర్యుడు:** ఖమ్మం : సమాజంలోని అసమానతలు రుగ్మతలు తొలగిపోవాలంటే మహిళా సాధికారత అవసరమని ఆ మహిళా సాధికారతకు మహిళ లే ముందుకు వచ్చి కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక టీటీడీసీ భవనంలో తెలంగాణ పోరాట య్యోదురాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతి ని పురస్కరించుకొని , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి అధ్యక్షతన మహిళా రిజర్వేషన్లు బీసీ మహిళా కోటా అంశంపై జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. తొలుత దివంగత నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో మొదట ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహిళలకు ప్రకటించిన రిజర్వేషన్లను త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలలో బీసీ మహిళల శాతాన్ని బట్టి రిజర్వేషన్లను పెంచాలని సూచించారు. ఇటీవల మహిళ వైద్యురాలిపై జరిగిన అత్యాచారాన్ని తీవ్రంగా మహిళలు ముందుకు వచ్చి వీటిపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.బీసీ మహిళ రాజకీయ రిజర్వేషన్ వేదిక అధ్యక్షురాలు, రచయిత్రి దాసోజు లలిత మాట్లాడుతూ జనాభాలో అత్యధిక శాతంగా ఉన్న బీసీ బీసీ మహిళల కు చట్టసభలలో సముచిత ప్రాధాన్యత , సాధికారత లభించాలంటే ప్రస్తుతం మహిళలకు ప్రకటించిన 33% రిజర్వేషన్లు సరిపోవని , వారి జనాభా బట్టి , రిజర్వేషన్లను 60 శాతం వరకు పెంపొదించి , అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముస్లిం మహిళలు తమ సాధికారత కోసం తామే ముందుకు వచ్చి , కృషి చేయాలని పిలుపునిచ్చారు. విసికే పార్టీ తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ జిలకర శ్రీనివాస్ మాట్లాడుతూ భూమికోసం ,భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో తమ సాధికారతకు తమ రిజర్వేషన్ల సాధనకు సమాజంలోని అసమానతల నిర్మూలనకు మహిళలు తమ పోరాట పటిమను ప్రదర్శించాలని , ప్రస్తుతం ఆ పోరాటానికి సమయం ఆసన్నమైందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలు సంఘటితంగా ఈ దేశంలో ఉద్యమాలు నిర్మిస్తూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బీసీ మహిళ రాజకీయ రిజర్వేషన్ల వేదిక లీగల్ అడ్వైజర్ , అడ్వకేట్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రస్తుత పురుషాధిక్యత సమాజంలో స్త్రీ ,పురుష వివక్షతలు సహజమని , ఈ వివక్షత కారణంగా మహిళలపై వేధింపులు, అత్యాచారాలు , హత్యలు జరగటం సాధారణ అంశంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా సాగుతున్న ఈ వివక్ష లు , అసమానతల కు కారణం మనువాదమేనని పేర్కొన్నారు. మనువాద కారణంగా దెబ్బతింటున్న మహిళ ఐక్యత అనే విషయాన్ని గమనించి , మహిళలు తమ సాధికారతకు తామే కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి మాట్లాడుతూ మండలాలలో , నియోజకవర్గం కేంద్రాలలో ఇలాంటి సదస్సులు నిర్వహిస్తూ అక్కడి మహిళలను అవగాహన కలిగించడంతోపాటు వారిని చైతన్య పరచాలని , స్థానిక సంస్థలలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలు అధిక సంఖ్యలో ఎన్నిక అయ్యేవిధంగా, మహిళా రిజర్వేషన్ల లో ఈ సామాజిక వర్గాల మహిళలకు ప్రత్యేక కోటా కోసం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమితి గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమా మాట్లాడుతూ మహిళ సాధికారత తోనే మహిళల హక్కులు నెరవేరుతాయని , ఆ హక్కుల సాధనకు మహిళలు ముందుకు వచ్చి ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సామాజిక కార్యకర్త , రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణోతు బద్రు నాయక్ , జర్నలిస్టు శ్రీదేవి , సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి , వేదాంత మౌర్య , రాకేష్ తదితరులు ప్రసంగించగా వీర నారీమణుల ఆశయ సాధన సమితి , బీసీ మహిళ రాజకీయ రిజర్వేషన్ల వేదిక ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు ముందు మహిళలు నిర్వహించిన ర్యాలీ , సదస్సు సందర్భంగా పక్రుద్దీన్ బృందం ఆలపించిన గేయాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీసీ నాయకురాలు మారోజు సృజన , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక , వీర నారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు కిరణ్మయిమై , విజయ్ , రవీందర్ నాయక్ , శ్రీలత , మిగడ రామారావు, చందు, దామల్ల జయ, లలిత , రవి , గోపి, వీరన్న నాయక్ , శ్రీనివాస్ నాయక్ , లక్ష్మణ్ ,మాధవి , ప్రమీల ,నాగేందర్ , అరుణ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి చేనేత, వ్యవసాయ శాఖ మాత్యులు

# తుమ్మల నాగేశ్వరావు గారి చిత్రపటములకు పాలాభిషేకం



**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి ప్రభాత సూర్యుడు ఖమ్మం:** హైదరాబాదు లలిత కళాతోరణం లో జరిగిన చేనేత కార్మికులు మరియు నేత కార్మికుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు చేనేత కార్మికులు వివిధ బ్యాంకులలో తీసుకున్న 30 కోట్లు రూపాయలు మాఫీ చేస్తున్నట్లు మరియు ఐ ఐ హెచ్ టి కు శ్రీ కొండ లక్ష్మణ్ బాబుజి గారి పేరు పెట్టినందుకు పాత బకాయిలు చేనేత కార్మికుల 290 కోట్లు మంజూరు చేసినందుకు మరియు చేనేత కార్మికులు ఎన్ని సంవత్సరాలు నేసిన అన్ని సంవత్సరాలు చేనేత భీమా వర్తిస్తుంది అని టెస్కో ఎన్నికల జరిపించేందుకు ఆదేశాలు జారీ చేసినందుకు ముఖ్యమంత్రి గారికి, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి చిత్రపటములకు పాలాభిషేకం చేయడం జరిగింది. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు ఖమ్మం కార్పొరేటర్ కమర్తపు మురళి గారు పాల్గొని ముఖ్యమంత్రి, మరియు మంత్రి గారికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు, తాటి శీను, పెండెం జనార్ధన్, బండారు శీను ,పిల్లలమర్రి కొండలరావు, దుస్సా సత్యనారాయణ ,పులిపాటి సంపత్ ,గుడ్ల శీను, గుడ్ల వీరభద్రం , మసనం సీతారామయ్య, గురు లింగం, దార్న రాజశేఖర్, బండారు, దాసరి వెంకటేశ్వర్లు, పారుపల్లి సత్యనారాయణ, కుసుమ హనుమంతరావు, బండారు కనకయ్య, ఊరుకొండ చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలపై కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం..



**అమరావతి,:** చంద్రబాబు ప్రభుత్వంపై మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుడమేరు, కృష్ణానది వరదలను వైసీపీ నేతలపై కక్ష తీర్చుకోవటానికి చంద్రబాబు ఉపయోగించటం దురదృష్టకరమని ఆరోపించారు. ప్రకాశం బ్యారేజ్?ను 3 బోట్లు ఢీకొన్న ఘటనకు వైసీపీ కుట్ర కారణమని చంద్రబాబు అపవాదు వేస్తున్నారని అన్నారు. వైసీపీ నేతలపై కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని అంబటి రాంబాబు పేర్కొన్నారు. గతంలో లేనంత వరద వల్ల ఎగువ నుంచి ప్రవాహంతో వందల బోట్లు కొట్టుకు వచ్చాయి.. దిగువకు చిన్న బోట్లు బ్యారేజ్ నుంచి కిందకి కొట్టుకు పోతే, పెద్దగా ఉన్న 3 బోట్లు మాత్రం బ్యారేజ్ దగ్గర చిక్కుకు పోయాయన్నారు. పోలీసులు ఈ కేసులో అరెస్ట్ చేసిన కోమటి రాము.. టీడీపీ ఎన్నారై విభాగానికి చెందిన కోమటి జయరాం బంధువు అని తెలిపారు. లోకేష్ తో ఫోటో దిగిన ఉషాద్రి కూడా వైసీపీ నేతగా చెబుతున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. అలాగే.. నందిగామ సురేష్, తలశిల రఘురాం మీద మళ్ళీ కేసులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జగన్ కు సన్నిహితంగా ఉండే వారిని అరెస్ట్ చేయాలని.. చంద్రబాబు చేసే చౌకబారు ఎత్తుగడలతో మీరే భ్రష్టు పడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు వరద వస్తుందని ముందే హెచ్చరిక చేయాల్సిన ప్రభుత్వం.. ఆ పని చేయలేదని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ.. ఏపీలో జనసేన అండగా, చంద్రబాబు ఇలా చేయటానికి ప్రధాన కారణం జగన్ అని అంబటి రాంబాబు తెలిపారు. జగన్ అంటే చంద్రబాబుకు భయం.. ఈ ఎన్నికల్లో గెలుపు తమ సొంత గెలుపు కాదని.. అందరిదీ అనే విషయం చంద్రబాబుకి తెలుసన్నారు. జగన్ వెనుక 40 శాతం ఓటు బ్యాంక్ ఉండటంతో వైసీపీని అణిచివేయాలని చంద్రబాబు ఆలోచన అని పేర్కొన్నారు. పడవలకు వేసే సహజ రంగులను వైసీపీకి ముడి పెడుతున్నారని.. వరదలు వచ్చి 10 రోజులు గడుస్తున్న బాధితులకు సాయం అందటం లేదని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

## రెండో జాబితాను విడుదల చేసిన ఆప్.. 9 మంది ప్రకటన



**న్యూఢిల్లీ,:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే మరో జాబితాను ఆమ్ ఆద్మీ పార్టీ విడుదల చేసింది. మంగళవారం తొమ్మిది మందితో కూడిన రెండో జాబితాను ఆప్ విడుదల చేసింది. సోమవారం 20 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. తాజా జాబితాతో కలిపి మొత్తం 29 స్థానాలకు అభ్యర్థులను ఆప్ వెల్లడించింది. హర్యానా.. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సొంత రాష్ట్రం. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇప్పటి వరకు 29 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా 61 స్థానాలకు ఆప్ అభ్యర్థులను వెల్లడించాల్సి ఉంది. కాంగ్రెస్‌తో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ బరిలోకి దిగాలని భావించింది. ఇందుకోసం పలుమార్లు రెండు పార్టీల మధ్య సుదీర్ఘ మంతనాలు జరిగాయి. అయినా కూడా చర్చలు ఫలించలేదు. ఆప్ 10 స్థానాలు కోరితే.. కాంగ్రెస్ మాత్రం సింగిల్ డిజిట్‌కే పరిమితం చేసింది. కేవలం 5-6 స్థానాల కంటే ఎక్కువ సీట్లు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. దీంతో ఆప్ ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం 20 మందిని ప్రకటించగా.. మంగళవారం మరో 9 మంది అభ్యర్థులను వెల్లడించింది. కాంగ్రెస్, బీజేపీ కూడా రెండు జాబితాలను విడుదల చేసింది. మరో జాబితా విడుదలకు కాంగ్రెస్ రెడీ అవుతోంది. అయితే ఎంపీలు.. ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తామని పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో హైకమాండ్ తర్జనభర్జన పడుతోంది. త్వరలోనే కాంగ్రెస్ మూడో జాబితా కూడా విడుదల కానుంది. ఇక బీజేపీ కూడా మంగళవారం రెండో జాబితా విడుదల చేసింది. 21 మందితో కూడిన లిస్టును ప్రకటించింది. మొత్తం బీజేపీ 88 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. అక్టోబర్ 5న పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 8న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరివిగా విరాళాలు




**అమరావతి,:** ఏపీ వరదలు ముంచెత్తాయి.. ముఖ్యంగా విజయవాడ నగరాన్ని భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి.. వరదలతో అపార నష్టం జరిగింది.. అంచనా వేస్తుంటే.. నష్టం పెరిగిపోతూనే ఉంది.. ఓవైపు ప్రజల ఆస్తులు.. వాహనాలు.. పంటలు.. విద్యుత్ వ్యవస్థ.. రవాణా వ్యవస్థ.. మున్సిపల్ వ్యవస్థ.. పంచాయతీరాజ్ వ్యవస్థ.. ఇలా అనేక రకాలుగా భారీ నష్టాన్ని చవిచూడాల్సిన వచ్చింది.. అయితే, మేం ఉన్నామంటూ దాతలు ముందుకు వస్తున్నారు.. సినీ, రాజకీయ ప్రముఖులు.. ఉద్యోగులు.. సంఘాలు.. రాజకీయ పార్టీలు.. వ్యక్తులు.. సంస్థలు.. సీఎం సహాయ నిధికి విరాళాలు ఇస్తున్నారు.. ఇక, ఈ రోజు కూడా సీఎం సహాయ నిధికి భారీగా విరాళాలు వస్తున్నాయి.. మంత్రి గొట్టిపాటి రవి నేతృత్వంలో సీఎం చంద్రబాబును కలిశారు విద్యుత్ ఉద్యోగుల జేఏసీ.. తమ ఒక్క రోజు జీతాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళంగా ఇచ్చారు.. రూ.10.60 కోట్లని వరద సాయంగా అందజేశారు.. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ.. వరదల్లో విద్యుత్ ఉద్యోగులు కష్టపడి పని చేశారు. విద్యుత్ పునరుద్దరించడంలో విద్యుత్ ఉద్యోగులు అద్భుతంగా పని చేశారు. వరద బాధితులకు సేవలతో పాటు.. వరద సాయం కింద ఒక్క రోజు జీతాన్ని ఇచ్చారు. చంద్రబాబు పడుతున్న కష్టానికి ఊడతా భక్తిగా విద్యుత్ ఉద్యోగులూ చేయూనిచ్చారనరి పేర్కొన్నారు మంత్రి గొట్టిపాటి రవి. మరోవైపు.. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నేతృత్వంలోని సర్వేపల్లి నియోజకవర్గ పారిశ్రామిక వేత్తలు సీఎం చంద్రబాబును కలిశారు.. రూ. 2.97 కోట్ల మేర నిధులు వరద సాయం కింద సీఎం రిలీఫ్ ఫండ్ కు అందించారు సోమిరెడ్డి నేతృత్వంలోని పారిశ్రామిక వేత్తలు. వరద బాధితుల్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు సర్వేపల్లి పారిశ్రామికవేత్తలు. ముఖ్యమంత్రి సహాయ నిధికి జెమినీ ఎడిబుల్ ఆయిల్స్ అండ్ ఫాట్స్ లిమిటెడ్ రూ.2 కోట్ల విరాళం.. seil semcorp థర్మల్ పవర్ ప్రాజెక్టు తరపున మరో రూ.50 లక్షల విరాళం.. ఇతర పామాయిల్ పారిశ్రామిక వేత్తలు నుంచి దాదాపు మరో రూ. 47 లక్షలు విరాళం కలిపి మొత్తం రూ. 2.97 కోట్లు సీఎం చంద్రబాబుకు అందజేశారు.. కనివినీ ఎరుగని రీతిలో వరద వచ్చింది. ఒక్క రోజులోనే 30-40 సెంటి మీటర్ల మేర వర్షం కురిసింది. కేంద్రం కూడా పెద్ద ఎత్తున స్పందించి సాయం అందిస్తుందని ఆశిస్తున్నాం. ప్రతి ఒక్కరూ వరద సాయం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు సోమిరెడ్డి.. ఇక, సీఎం చంద్రబాబును కలిశారు ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల జేఏసీ తమ వంతు సాయంగా వరద సాయం అందించారు ఎక్సైజ్ ఉద్యోగులు. మా శాఖ నుంచి రూ. 2.70 కోట్ల మేర వరదబాధితులకు సాయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందించారు ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు.

## పసుమర్తిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు



కల్లూరు- ప్రభాత సూర్యుడు: మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రదాత కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు అనారోగ్యం కారణం గా హాస్పిటల్ లో వైద్యం పొంది విష్యం తెలిసిందే. హైదరాబాదులోని చందర్ రావుని పలువురు కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కలుసుకుని ఆరోగ్య వివరాలు తెలుసుకుని పరామర్శించిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు,రాజబోయిన శీను, షేక్ ఈసూబ్, పసుపులేటి శ్రీనివాసరావు, గుమ్మడిదల ప్రవీణ్, షేక్ జానీ, పొన్నూరు వెంకటేశ్వరావు, తోట సుబ్బారావు, తండు రాములు మరియు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఈ రిజర్వేషన్ బడుగులకు శాపం!




ఈడబ్ల్యూఎస్" అంటే, ఉన్నత కులాల్లో ఆర్థిక వెనుకబాటు ఆధారంగా విద్య, ఉద్యోగాలలో ఇచ్చే రిజర్వేషన్. వీరికి మొత్తం ఉద్యోగాలలో 10శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారు. సమాజంలో 5శాతం ఉన్న వారికి 10శాతం రిజర్వేషన్లు ఇవ్వ డం దుర్మార్గం. దీనివల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అవకాశాలు కోల్పోతున్నారు. ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు ఉండగా, సమాజంలో 52 శాతం పైగా ఉన్న బీసీలకు 26శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయి. ఉదాహరణకు "ఈడబ్ల్యూఎస్" రిజర్వేషన్ పొందిన మహిళా అభ్యర్థి, ఎస్సీ మహిళా అభ్యర్థి కన్నా తక్కువ మార్కులు తెచ్చుకున్నా ఉద్యోగం పొందుతుంది. ఇటీవల తెలంగాణా పోలీస్ ఉద్యోగ నియామక పరీక్షలలో, గురుకుల ఉద్యోగ పరీక్షలలో ఇది నిరూపితమైంది. ఈడబ్ల్యూఎస్ వారికి రిజర్వేషన్లు ఇవ్వటం వల్ల మెరిట్ తెచ్చుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు ఓపెన్ కేటగిరీలలో అవకాశాలు కోల్పోతున్నారు. వీరు మెరిట్‌తో ఓపెన్ కేటగిరీలో ఉద్యోగం పొందినప్పుడే, ఇదే కేటగిరీలోని కింది అభ్యర్థులకు వారి కేటగిరీలో ఉద్యోగం దక్కు తుంది. కానీ ఈడబ్ల్యూఎస్ విధానం వల్ల ఓపెన్ కేటగిరీలో సెలెక్ట్ కావాల్సిన ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ అభ్యర్థులు కిందికి దిగి వారి రిజర్వేషన్ కేటగిరీలోకి వెళ్లవలసి వస్తుంది. ఫలితంగా కొంచం తక్కువ మార్కులు వచ్చి బోర్డర్‌లో సెలెక్ట్ కావలసిన రిజర్వుడ్ కేటగిరీ అభ్యర్థులు ఉద్యోగం పొందలేకపోతున్నారు.

### బీసీల పిల్లలకు తీవ్ర అన్యాయం

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయకపోతే భవిష్యత్‌లో అత్యున్నత ఉద్యోగాలల్లో వెనుకబడిన కులాల వారు ఉండరు. ఆ ఉద్యోగాలలో సింహభాగం అగ్రకులాలవారే దక్కించుకుంటారు. పాలకులంతా అగ్రకులాల వారే కావడంతో, ఈ రిజర్వేషన్‌లపై ఏమీ మాట్లాడటం లేదు. న్యాయస్థానాలలో కూడా అడ్డు లేకుండా ఉత్తర్వులు పొందారు. బడుగు, బలహీన కులాలకు చెందిన నాయకులు, మేధావు లు ఈ రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా బీసీ నాయకులు ఉద్యమించాలి. ఎస్సీ, ఎస్టీలకు, వారి జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు ఉన్నాయి, అగ్రకులాల వారికి ఈడబ్ల్యూఎస్ రూపంలో వారి జనాభాకు మించి రిజర్వేషన్లు ఉన్నాయి. కానీ బీసీలకు మాత్రం వారి జనాభాలో సగం రిజర్వేషన్లు మాత్రమే ఉన్నాయి. దీనివల్ల భవిష్యత్తులో విద్యా, ఉద్యోగాలలో బీసీ పిల్లలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.

### బీసీ కులగణన తప్పనిసరి!

జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలి. బీసీ కులగణన జరగాలి, అప్పుడే అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేస్తాయి. చట్టసభలలో అగ్ర కులాలు ఉన్నంత కాలం బీసీలకు ఏ రంగంలో కూడా న్యాయం జరగదు. కాబట్టి అగ్ర కులాల వారిని చట్ట సభలకు పంపే ఓటును అగ్రకులాలకు వేయకుండా నిరాకరించాలి. అప్పుడు మాత్రమే బీసీలకు న్యాయం జరుగుతుంది.

# పావురాల నుంచి డాల్ఫిన్ల దాకా..



### గూఢచారులుగా జంతువులు, పక్షులు

బెలుగా జాతికి చెందిన అరుదైన పెద్ద గూఢచారి తిమింగలం 'హవాల్దిమీర్'దక్షిణ నార్వే తీరంలో బుల్లెట్ గాయాలతో విగతజీవిగా కనిపించడం ఇటీవల అంతర్జాతీయ వార్తాంశంగా నిలిచింది. దీంతో అసలు మనిషి ఇంతవరకు ఏ జాతుల జీవులను నిఘా కోసం గూఢచారులుగా వినియోగించుకున్నాడన్న చర్చ మొదలైంది. గూఢచారులుగా ఈ జంతువులు నిర్వర్తించిన విధుల్లేంటి. వాటిల్లో అత్యుత్తమ గూఢచారి ఏది? వంటి ఆసక్తికర అంశాలపై ఇప్పుడు ఓ లుక్కేద్దాం..

### గూఢచార జీవులు...

అత్యాధునిక పరికరాలు, చిన్న నిఘా కెమెరాలు రాకముందు సుదూర ప్రాంతాలకు రహస్య సమాచారాన్ని సురక్షితంగా చేరవేయడం ఓ సవాలుగా ఉండేది. దీంతో సందేశాలు పంపడానికి పావురాలను ఉపయోగించేవారు. మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో నిఘా కోసం జర్మన్ సైన్యం ప్రత్యేకంగా బుల్లి కెమెరాలు రూపొందించి వాటిని పావురాలకు కట్టింది. వాటిల్లో రికార్డయ్యే సమాచారంతో శత్రు జాడ తెల్సుకునేది. రెండో ప్రపంచ యుద్ధంలో మిత్రరాజ్యాలూ గూఢచర్యానికి పావురాలనే నమ్ముకున్నాయి. 1970లలో అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ(సీఐఏ) తన ప్రత్యేక నిగా ఆపరేషన్ 'టకానా'లో భాగంగా బుల్లి కెమెరాలు అమర్చిన పావురాలను సోవియట్ రష్యాలోకి పంపింది. ఇలా పావురాలు మాత్రమే కాదు.. పిల్లులు, తిమింగలాలు, డాల్ఫిన్లు, ఇంకొన్ని రకాల పక్షులు, చనిపోయిన జంతువులు కూడా కోవర్ట్ ఆపరేటర్లుగా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాయి.

### డాల్ఫిన్లతో ప్రత్యేకంగా..

ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో సోవియట్ నావికాదళం సముద్ర క్షీరదాలతో వివిధ కార్యక్రమాలను చేపట్టింది. వీటిలో ఒకటి డాల్ఫిన్లకు శిక్షణ ఇవ్వడం. అమెరికా నావికాదళం సముద్ర క్షీరదాల కార్యక్రమం(ఎంఎంపీ) కింద సముద్రజలాల్లో నిఘా కోసం డాల్ఫిన్లను ఉపయోగించింది. 1960లలో ప్రాజెక్ట్ ఆక్సిగాస్‌లో భాగంగా శత్రు నౌకలకు పేలుడు పరికరాలను అమర్చేందుకు సీఐఏ డాల్ఫిన్లకు శిక్షణ ఇచ్చింది. ఈ కార్యక్రమానికి సముద్రాల్లో స్వేచ్ఛగా తిరిగే రెండు 'బాటిల్‌నోస్'డాల్ఫిన్లను ఉపయోగించారు. ప్రపంచంలోని అత్యంత తెలివైన జంతువులుగా డాల్ఫిన్లు ప్రసిద్ధి చెందాయి. క్రిమియాలోని సెవాస్టోపోల్ నల్లసముద్రంలోని నౌకాదళ స్థావరంలో శత్రు డైవర్లను గుర్తించడానికి, ఎదుర్కోవడానికి డాల్ఫిన్లకు శిక్షణ ఇచ్చేందుకు రష్యా గత సంవత్సరం ఒక క్షీరద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని బ్రిటిష్ ఇంటెలిజెన్స్ నివేదిక బహిర్గతంచేసింది. 2023 ఏప్రిల్ నుంచి జూన్ వరకు సెవాస్టోపోల్ నౌకాశ్రయంలో తేలియాడే క్షీరదాల బోనుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు బ్రిటిష్ సైనిక నిఘా ఉపగ్రహ చిత్రాల్లో వెల్లడైంది.

### పిల్లుల చెవులకు మైక్రో ఫోన్లు

పిల్లులను తెలివైన జంతువులుగా భావిస్తారు. సీఐఏ 1960వ దశకంలో పిల్లులను ఉపయోగించి 'ఆపరేషన్ అకౌస్టిక్ కిట్టీ'అనే ప్రాజెక్టును అభివృద్ధి చేసింది. దీని కోసం 2 కోట్ల డాలర్లు ఖర్చు చేసింది. ప్రాజెక్టులో భాగంగా పిల్లుల చెవుల్లో మైక్రోఫోన్లను ఏర్పాటు చేసింది. ఇవి సోవియట్ దౌత్యవేత్తలు, ఏజెంట్ల సంభాషణలను రహస్యంగా రికార్డ్ చేస్తాయి. పిల్లి పెంపుడు జంతువు. అది బహిరంగ ప్రదేశాలు, కొన్ని రహస్య ప్రదేశాల్లో అవి ప్రత్యక్షమవడం శత్రు దేశాలకు అనుమానాలు పెంచే అవకాశం ఉంటుంది. అదీగాక పిల్లులను నియంత్రించడం అంత సులభం కాదు. శిక్షణాసమయంలో వాటిని శిక్షకులు నియంత్రించలేక చేతులెత్తేశారు. పిల్లులు వాటికి సూచించిన ప్రాంతాలకు కాకుండా తమకిష్టమైన ప్రదేశాల్లో చక్కర్లు కొట్టాయి. దీంతో చేసేదిలేక చివరికి 1967లో ఈ కార్యక్రమానికి ఫుల్‌స్టాప్ పెట్టేశారు.

### టాప్ ఏజెంట్.. పావురం

పిల్లులు, చనిపోయిన ఎలుకల వంటివాటిని రంగంలోకి దింపి పని కానిచ్చినప్పటికీ వివిధ దేశాల నిఘా సంస్థలు శతాబ్దాలుగా ఎక్కువ నమ్మకం పెట్టుకున్నది పావురం మీదనే. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటిష్ ఇంటెలిజెన్స్ నిర్వహించిన అత్యంత విజయవంతమైన గూఢచారి కార్యక్రమం 'ఆపరేషన్ కొలంబా'పావురాలతోనే విజయంవంతమైంది. జర్మన్ సైనిక కార్యకలాపాలను, సున్నితమైన సైనిక స్థానాలపై నిఘాను హోమింగ్ జాతి పావురాలు సేకరించాయి. పేపర్‌పై రాసిన సందేశాలను సూక్ష్మ డబ్బాల్లో పెట్టి పక్షి కాలికి కట్టేశారు. ఈ రహస్య సందేశాలలో నాజీ దళాల కదలికలు, నాజీల కొత్త ఆయుధాలపై నివేదికలు, ప్రణాళికాబద్ధమైన రాకెట్ దాడుల వివరాలను వేగులు సేకరించి పావురాల ద్వారా ప్రధాన కేంద్రానికి రహస్యాన్ని పంపేవారు. రచయిత గోర్డాన్ కోరేరా 'ఆపరేషన్ కొలంబా: ది సీక్రెట్ పీజియన్ సర్వీస్'పుస్తకంలో ఇలాంటి ఎన్నో వివరాలు ఉన్నాయి. బ్రిటిష్ ఇంటెలిజెన్స్ 1941 నుంచి 1944 మధ్య నాజీ ఆక్రమిత ఐరోపాపై 16,000 హోమింగ్ జాతి పావురాలను వాడారు. అన్నింటికన్నా ముఖ్యంగా పక్షుల ద్వారా గూఢచర్యం విజయవంతంకావడంతో నూతన టెక్నాలజీలకూ కపోతమే స్ఫూర్తిగా నిలిచింది. గత నెలలో చైనా అచ్చం పావురంలాగా ఉండే చిన్నపాటి నిఘా డ్రోన్‌ను ఆవిష్కరించడం తెల్సిందే.

### గూఢచార పావురాలని...

భారత ఉపఖండంలో సందేశాలను పంపించడానికి పావురాలను ఉపయోగించినట్టుగా చరిత్ర చెబుతోంది. 2020 మేలో కశ్మీర్‌లోని ఓ గ్రామంలో నంబర్ల సెట్ ఉంగరం కలిగిన పావురం కనిపించింది. దానిని పట్టుకున్న గ్రామస్తులు పోలీసులకు అప్పగించారు. పాకిస్తాన్‌కు చెందిన గూఢచారి పావురమై ఉంటుందని, దానిపై ఉన్నది కోడ్ అని అనుమానించిన పోలీసులు.. డీ క్రిప్ట్ చేయడానికి ప్రయత్నించారు. చివరికది గూఢచారి పావురం కాదని తేలడంతో విడిచిపెట్టారు. 2016 అక్టోబర్‌లో భారత ప్రధానిని బెదిరిస్తూ మరో పావురం కనిపించింది. పంజాబ్‌లోని పఠాన్ కోట్‌లో ఈ పావురాన్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. 2023 మేలో ముంబైలో దొరికిన పావురాన్ని చైనా గూఢచారిగా అనుమానిస్తూ ఎనిమిది నెలల పాటు బోనులో ఉంచి దాని ఆనుపానాలు సేకరించారు. ఆ పావురం కాలుకు ఉంగరాలు కట్టి, దాని రెక్కల కింది భాగంలో చైనీస్ భాషలో ఏదో రాశారు. అయితే అది తైవాన్‌లో రేసింగ్ పోటీలో పాల్గొన్న పక్షి అని ఫిబ్రవరిలో తేలడంతో ఎట్టకేలకు దానిని అధికారులు వదిలేశారు.

# 70 ఏళ్ల వయసులో మెడికల్ గ్రాడ్యుయేట్‌గా

### రికార్డు సృష్టించిన మలేసియా వ్యక్తి తోహ్ హాంగ్‌కెంగ్




వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమే. అనుకున్న లక్ష్యం సాధించేందుకు వయసు ఏమాత్రం అడ్డురాదని మలేసియాకు చెందిన 70 ఏళ్ల తోహ్ హాంగ్‌కెంగ్ నిరూపించారు. ఇప్పటికే రిటైర్డ్ అయిన తోహ్ ఇటీవల మెడికల్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఔరా అనిపించారు. 70 ఏళ్ల వయసులో మెడిసిన్ చేసి ప్రపంచంలో అత్యంత ఎక్కువ వయసులో మెడిసిన్ చేసిన వారిలో ఒకరిగా తోహ్ రికార్డ్ సృష్టించారు. శంకర్ దాదా ఎంబీబీఎస్ గుర్తుందా..! చిరంజీవి స్టైల్‌గా క్లాస్‌లోకి వస్తుంటే అందరూ ఆయనను ప్రొఫెసర్ అని పొరబడతారు. ఫిలిప్పీన్స్‌లోని సెబులో ఉన్న సౌత్ వెస్టర్న్ యూనివర్సిటీ పీహెచ్ ఎంఏ విద్యార్థులు సైతం తోహ్ మొదటిసారి క్లాసులో అడుగుపెట్టినప్పుడు అలాగే అనుకున్నారు. కానీ తోటి విద్యార్థి అని తర్వాత తెల్సుకుని ఆశ్చర్యపోయారు. ఇప్పుడు ఆయనను 'సర్ తోహ్'అంటూ గౌరవంగా పిలుచుకుంటున్నారు. అయితే ఆయన చిన్నతనం నుంచే డాక్టర్ కావాలనేమీ కలలు కనలేదు. అప్పటికే ఆర్థికశాస్త్రం, రసాయన శాస్త్రం, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ చదివేశారు. తర్వాత ఆయన మనసు మెడిసిన్ వైపు మళ్లింది. 2018లో కిర్గిజిస్తాన్ విహారయాత్రలో ఉండగా ఇద్దరు యువ భారతీయ వైద్య విద్యార్థులను కలిశారు. ఆ పరిచయం ఆయనను వైద్య విద్య పట్ల అమితాసక్తిని పెంచిందని తోహ్ చెప్పారు. 2019లో కార్పొరేట్ ప్రపంచం నుంచి పదవీ విరమణ పొందాక మెడిసిన్ ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యారు. కానీ అన్నిచోట్లా వైద్యవిద్య చదవడానికి వయోపరిమితి అడ్డుగా ఉందని తర్వాత అర్థమైంది. ఈ వయసులోనూ తనను మెడిసిన్ చదివేందుకు అనుమతించే కాలేజీ కోసం తెగ తిరిగారు. అయితే తమ పని మనిషి కూతురు చదివిన ఫిలిప్పీన్స్‌లోని వైద్య పాఠశాలలో వయోపరిమితి లేదని తెలుసుకుని ఎగిరి గంతేశారు. వెంటనే దరఖాస్తు చేసుకోవడం, ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూ, తర్వాత సెలక్షన చకచకా జరిగిపోయాయి. పెట్టే బేడా సర్దుకుని అక్కడికి వెళ్లిపోయి స్కూల్లో చేరారు. 2020లో కరోనా విజృంభించడంతో



హాంకాంగ్‌కు మకాం మార్చేసి తన క్లాసులన్నీ ఆన్‌లైన్‌లో విన్నారు. కుటుంబం, సహాధ్యాయిల సహకారంతో గత జూలైలో మెడిసిన్ పట్టా అందుకున్నారు. రెసిడెన్సీ అనుభవంతో పూర్తిస్థాయి లైసెన్స్‌డ్ డాక్టర్‌గా మారడానికి ఆయనకు మరో పదేళ్లు పట్టొచ్చు.

### విదేశీ విద్యార్థుల ట్యూషన్ ఫీజుల కోసం..

మెడికల్ బోర్డు పరీక్ష కోసం ఏడాది పాటు ఇంటర్న్‌షిప్, మరింత అధ్యయనం అవసరం. దానికి బదులుగా అతను హాంకాంగ్‌లో స్నేహితుడి సంస్థ అలెర్జీ అండ్ ఇమ్యునాలజీ డయాగ్నస్టిక్స్‌లో కన్సల్టెంట్‌గా పని చేయాలని యోచిస్తున్నారు. త నలాగా మెడిసిన్ చేస్తున్న పేద పిల్లలకు సాయం చేద్దామని భావించారు. ట్యూషన్ ఫీ చెల్లించడానికి కష్టపడే విదేశీ వైద్య విద్యార్థుల కోసం స్కాలర్‌ప్ ఫండ్‌ను ఏర్పాటుచేశారు. అసోసియేషన్ ఆఫ్ అమెరికన్ మెడికల్ కాలేజెస్ ప్రకారం అమెరికాలో ప్రభుత్వ వైద్య పాఠశాలలలో స్థానిక విద్యార్థులకు సంవత్సరానికి సగటు ట్యూషన్ ఫీజు సుమారు 60,000 డాలర్లు. విదేశీ విద్యార్థు లకు 95,000 డాలర్లు ఖర్చు అవుతుంది. ప్రైవేటు వైద్య పాఠశాలల్లో విదేశీయులకు ట్యూషన్, ఫీజులు 70 వేల డాలర్ల వరకు ఖర్చవుతోంది. అంతర్జాతీయ విద్యార్థుల విషయానికొస్తే ఈ మొత్తం చాలా ఎక్కువ. ఫిలిప్పీన్స్‌లో ట్యూషన్ ఫీజులు అంత ఎక్కువగా లేవు. తోహ్ సౌత్ వెస్టర్న్ వర్సిటీ ఏడాదికి దాదాపు 5,000 డాలర్లు ఖర్చు చేశారు. ఆసియాలో అభివృద్ధి చెందుతున్న దేశాల విద్యార్థులకు ఇది పెద్దమొత్తమే. ఇలాంటివారికి ఆ నిధిని ఖర్చు చేయనున్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215